రైతు బలం
దేశ బలం

రైతు సంక్షేమం.. సమాజ అభివృద్ధి..
సుసంపన్న భారత్

తెలుగు రైతుల కోసం...
రైతుల సంక్షేమం కోసం...
వ్యవసాయ అభివృద్ధి కోసం...

ఆదిత్య

వ్యవసాయ పత్రిక

(టీ మీడియా అనుబంధం)

14 అక్టోబర్ 2026 | బుధవారం | సంచిక: 01

రైతు సమస్యలు | వ్యవసాయ సమాచారం | మార్కెట్ ధరలు | సాంకేతికత | పంటల మార్గదర్శి



ఎండుతున్న పంటలకు ట్యాంకర్లతో నీరు

రోజుకు రూ.1,000 అద్దెతో పంటను కాపాడుకునే ప్రయత్నం



సాబాద్, రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 14: రంగారెడ్డి జిల్లా సాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో వర్షాలు లేక భూగర్భ జలాలు భారీగా తగ్గడంతో రైతు రాజు తన పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పిస్తున్నారు.

ప్రస్తుతం రోజుకు 10 నుండి 15 ట్యాంకర్ల వరకు నీటిని పొలాల్లోకి విడుస్తున్నట్లు రైతు తెలిపారు. మరో 20 రోజులు నీరు అందితేనే పంట చేతికి వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇప్పటికే అర ఎకరం వరి పంట ఎండిపోగా, మిగిలిన పంటను కాపాడుకునేందుకు భారీగా భర్చు చేస్తున్నానని వాపోయారు. విద్యుత్ సరఫరా సరిగా లేక మోటార్లు నడపడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతు రాజు వెల్లడించారు.

అధికారులు స్పందించి తక్షణ సహాయం అందించాలని, నీటి సరఫరా, విద్యుత్ సాకర్యం మెరుగుపరచాలని రైతు విజ్ఞప్తి చేశారు.

మన్యం కాఫీ మార్కెటింగ్ ప్రారంభం

అల్లూరి సీతారామరాజు జిల్లా, అక్టోబర్ 14: ఏపీఎఫ్‌డీసీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కాఫీ తోటల్లో ఈ ఏడాది పండ్లి సేకరణకు సిద్ధమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన రైతులు సాగు చేస్తున్న మన్యం కాఫీకి డేశ, విడేశీ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉంది.

గత ఏడాది జిల్లాలో 175 మెట్రిక్ టన్నుల క్లీన్ కాఫీ ఉత్పత్తి నమోదైంది. గిరిజన రైతులకు మెరుగైన ధర లభించేలా పర్యాటక కేంద్రాలు, వారపు సంతల్లో మన్యం కాఫీ జిలో ధరను రూ.200గా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.



కేంద్ర కాఫీ బోర్డు అంచనా ప్రకారం ఈ ఏడాది అల్లూరి సీతారామరాజు జిల్లాలో 18,000 టన్నుల కాఫీ ఉత్పత్తి లక్ష్యంగా ఉంది.

మన్యం కాఫీకి మంచి మార్కెట్ అవకాశాలు ఉండటంతో గిరిజన రైతుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

కరెంటు కోతలు.. కరువు కోరలు..

హైదరాబాద్, అక్టోబర్ 14:

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ సమస్యలతో వ్యవసాయ మోటర్లు తరచూ కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజుకు 6 నుండి 7 గంటలకంటే తక్కువ సమయం మాత్రమే విద్యుత్ అందుకోందని రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. వోల్టేజీ హెచ్చు తగ్గులతో మోటర్లు దెబ్బతింటున్నాయని, చాలా చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు నోచుకోవడం లేదని చెప్పారు.

ఇటీవలి కాలంలో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించడంతో రాత్రివేళల్లో రైతులు పొలాల్లోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేయాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

